17వ వసంతంలోకి
# సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
మంగళవారం | 23 జనవరి 2024 | పేజీలు : 8





# అంతా రామమయం

● ప్రతి నోట రాముడి మాట ● బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ ప్రత్యక్ష వీక్షణ ● సర్వాంగ సుందరంగా రామాలయాలు




మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 22) :భారతీయుల ఐదు శతాబ్దాల సుందర స్వప్నం సాకారమౌతున్న వేళ మేడ్చల్ మండల వ్యాప్తంగా ప్రతి నోట అయోధ్య మాటే వినబడింది. ప్రతి చోట శ్రీరాముడి నామస్మర కనిపించింది. మండల వ్యాప్తంగా రామాలయాలన్నింటిని కాషాయ జండాలు, శ్రీరాముడు, ఆంజనేయుడి చిత్రాలతో అలంకరించారు. ఆలయాల్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆదివారం నుంచి రామాలయాల్లో శ్రీరామ భజనలు నిర్వహించారు. టీవీలు పెట్టి భక్తులకు అయోధ్య రామమందిర ప్రారంభోత్సవ దృశ్యాలతో కనువిందు చేయనున్నారు. మేడ్చల్ పట్టణంతోపాటు మండలంలోని ప్రతి గ్రామంలో చూసినా ప్రతిచోటా ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. మిగతా 3లో



## శ్రీ రాముని వేషధారణలో చిన్నారులు

వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 22):
అయోధ్యలోని రామ మందిరంలో శ్రీ రాముని ప్రాణ ప్రతిష్ఠ సందర్బంగా నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారులు లాస్య రెడ్డి, లోక్య రెడ్డిలు శ్రీ రాముని వేషధారణలో అలరించారు.





## ప్రజావాణిలో 45 దరఖాస్తులు

● జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి22) : జిల్లాలో ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా 45 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 45 మంది నుండి ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యల గురించి తెలుసుకుంటూ, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. అంతకుముందు జిల్లా అధికారులతో ఆయన మాట్లాడుతూ.... ఈనెల 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని సూచించారు. ఉదయం 9 గంటలకు ఎన్నెపల్లి చౌరస్తా నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఇట్టి ర్యాలీలో అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని సూచించారు. ర్యాలీ అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ప్రతిజ్ఞ, సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ సందర్భంగా ఐదుగురు వయోవృద్ధులు, ఐదుగురు కొత్తగా ఓటర్ ఐడి పొందిన యువకులను సన్మానించాలన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించు కార్యక్రమంలో ఆకర్షణీయమైన శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందు కు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

● మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం
● జిల్లా వ్యాప్తంగా ప్రజావాణిలో 77 దరఖాస్తులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జనవరి,22): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులు, ఆర్జీలను పరిష్కరించడానికి ప్రధాన్యతనివ్వాలని ఈ విషయంలో అధికారులు వారి వారి శాఖలకు సంబంధించిన ఆర్జీలను జాప్యం చేయకుండా సత్వరమే పరిష్కరించి వారి సమస్యలు అక్కడికక్కడే తీర్చాలని జిల్లా కలెక్టర్ గౌతం అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియలతో కలిసి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ గౌతం జిల్లాలోని ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలకు సంబంధించి ఆర్జీలు, దరఖాస్తులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజలు తమ సమస్యలు పరిష్కారవు తాయని ఎంతో దూరం నుంచి వ్యయప్రయాసాల కోర్చి వస్తుంటారని దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలు, దరఖాస్తులు, ఫిర్యాదులను వీలైతే అధికారులు వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రజల వద్ద నుంచి వచ్చిన 77 ఫిర్యాదులు వచ్చాయని తెలిపినారు. దీంతో పాటు రాష్ట్ర స్థాయి నుంచి వచ్చే ప్రతి ప్రజావాణి ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వాటిని ఎక్కడ కూడా పెండింగ్లో ఉంచకుండా వెనువెంటనే పరిష్కరించాలని... ఈ కార్యక్రమంలో, జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అయోధ్యలో కొలువుదీరిన రామయ్య

- శ్రీరాముడు లోకానికి ఆదర్శం
- సర్పంచ్ సంధ్య భాస్కర్ రెడ్డి



పూడూరు మేజర్ న్యూస్ (జనవరి 22)ః శ్రీరాముడు లోకానికి ఆదర్శప్రాయుడని సర్పంచ్ సంధ్య భాస్కర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని సోమన్ గుర్తి దేవనోనిగూడ ఎనికెపల్లి అంగడిచితంపల్లి కడుమూరు చింతలపల్లి తదితర గ్రామాలలో సర్పంచులు ఎంపీటీసీల ఆధ్వర్యంలో అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం లో భాగంగా మండల పరిధిలోని అన్ని గ్రామాలలో అంగరంగ వైభవంగా శ్రీరామునికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామాలలోని దేవాలయాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. దేవాలయాల వద్ద ఉదయం నుంచి శ్రీరామ నామస్మరణతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు యువత పెద్ద ఎత్తున పాల్గొని రామనామ భజనలు చేశారు. గ్రామాలలో శ్రీరాముని శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంధ్య భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ... భారత ప్రజల చైతన్యానికి రామమందిర నిర్మాణం ఒక పునాది అని అన్నారు. ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని స్వామి వారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సిరిదేవికా, శివారెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, గోపాల్, బాలరాజ్, మధుసూదనా చారి, వెంకట్ చారి, వెంకటేష్, భజన భక్తులు రాజేందర్, శంకర్, కృష్ణ, మహేందర్, దేవనోనిగూడ గ్రామంలో... సర్పంచ్ బుచ్చన్న, ఉపసర్పంచ్ దశరథ్, నాయకులు వెంకటయ్య, చిన్న నారాయణ, భాస్కర్, పెద్ద నారాయణ, రామ్ చందర్, అంజయ్య, నర్సింలు, మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## రామ నామస్మరణతో మార్మోగుతున్న గ్రామాలు

- మాజీ శాసనసభ్యులు పైలట్ రోహిత్ రెడ్డి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 22)ః అయోధ్యలో సోమవారం శ్రీరామ మందిరం ప్రారంభోత్సవం, బాల రాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకొని తాండూరు మండల పరిధిలోని జిన్ గుర్తి, గౌతాపూర్, వీరారెడ్డిపల్లి, గుంత బాస్ పల్లి,కోట బాస్ పల్లి, గ్రామాలలో ఉత్సవ వాతావరణం నెలకొంది. శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర్ పిలుపు మేరకు రామభ క్తులు పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించారు. హనుమాన్ ఆలయాల్లో పూజా కార్యక్రమాలకు నిర్వహించిన తాండూర్ మాజీ శాసనసభ్యులు పైలెట్ రెడ్డి పాల్గొన్నారు. సీతారాముల వారి శోభాయాత్ర, హనుమాన్ చాలీసా పారాయణం వంటి కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూర్ మాజీ శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలో ఉన్న ఆంజనేయ ఆలయం వరకు పూజలు నిర్వహించారు శ్రీరాముని శోభాయ త్ర పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరేందర్ రెడ్డి, గౌతాపూర్ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, ఆర్. మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ వసంత్ కుమార్, మిట్ట వాసుపల్లి సర్పంచ్ నరేందర్ రెడ్డి శ్రీనివాస్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# శివాజీనగర్‌లో ఘనంగా శ్రీ రామ ప్రాణ ప్రతిష్ట ఉత్సావం



అయోధ్యలో జరిగిన కార్యక్రమాన్ని ఎల్ఈడిలో వీక్షిస్తున్న దృశ్యం.

వికారాబాద్,మేజర్న్యూస్(జనవరి22)ఃవికారాబాద్ పట్టణంలోని శివాజీ నగర్ కాలనీలో సోమవారం అయోధ్యలోని రామ ప్రాణ ప్రతిష్ట ఉత్సవాలు మాతా బాల భక్త సమాజం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీరామునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా అయోధ్యలో జరిగిన రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఎల్ఈడిలో వీక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం కాలనీవాసులు తమ ఇళ్ల దగ్గర 5 దీపాలను వెలిగించారు. అనంతరం బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు టి.సదానంద్ రెడ్డి మాట్లాడుతూ...అయోధ్యలో రామమందిరం నిర్మాణంతో 500 సంవత్సరాల హిందువుల కల నెరవేరిందన్నారు. అయోధ్య రామ మందిర్ నిర్మాణంలో ప్రధాని నరేంద్ర మోడీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తదితరుల కృషి ఉన్నదన్నారు. శ్రీరామ ప్రాణప్రతిష్ట కార్యక్రమం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో 24వ కౌన్సిలర్ టి.శ్రీదేవి, జగన్నాథ్ రెడ్డి, నర్సిములు, రామకృష్ణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర సేవకుడు డాక్టర్ నర్సిములు గౌడ్ ను ఘనంగా సన్మానించారు.

## అంతా రామమయం...

★ ఊరువాడలో మారుమ్రోగిన శ్రీరామ నామం



ఎల్ఈడి ద్వారా వీక్షిస్తున్న భక్తులు.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 22)ఃఅయోధ్య నగరం లోని బాల రాముని ప్రాణప్రతిష్ట నిర్వహించడంతో కుల్కచర్ల మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో రామనా మస్మరణతో మారుమ్రోగాయి. ఆయా గ్రామాలలో యజ్ఞ హోమాలు, భజనలు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించుకున్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని ఎల్ఈడి ద్వారా శ్రీరాముని యొక్క ప్రాణప్రతిష్ట ప్రత్యక్ష ప్రసారాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు, రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.



పురవీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తున్న భక్తులు.

# అయోధ్యలో శ్రీరామ ప్రాణప్రతిష్ట

- గ్రామ గ్రామాన శ్రీరామ నామ స్మరణలే
- పురవీధుల గుండా ప్రశాంత వాతావరణంలో శోభాయాత్ర

కోటపల్లి,మేజర్ న్యూస్(జనవరి22):వందల సంవత్సరాలుగా ప్రపంచం ఎదురు చూస్తున్న అయోధ్యలో శ్రీరామ మందిరం నిర్మాణ కళ నెరవేరింది. ప్రపంచమే అబ్బురపరిచే విధంగా అయోధ్యలో శ్రీరామ దేవాలయ నిర్మాణం లో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సోమవారం వేద పండితుల చేతుల మీదుగా అతిరథ మహారతుల ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీరామ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని కోటపల్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలోని మందిరాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కోటిపల్లి మండల కేంద్రంలో హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ శోభ యాత్ర నిర్వహించారు.



కోటిపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన శోభాయాత్రలో పాల్గొన్న జడ్పీ చైర్పర్సన్ సునీత మహేందర్ రెడ్డి.

**★అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి భూమి పూజ....**

కోటపల్లి మండల సమీపంలోని చందనగిరి వెంచర్ లో కే శివకుమార్, ఎన్. చంద్రశేఖర్ రెడ్డి, డి. మల్ రెడ్డి లు స్థలాన్ని కేటాయించారు. సోమవారం కోటిపల్లి మండల కేంద్రంలో శోబయాత్రలో పాల్గొన్న జెడ్పి చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి చందనగిరి వెంచర్ లో అయ్యప్ప దేవాలయానికి కేటాయించిన స్థలంలో దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవాలయ నిర్మాణానికి పెద్ద మనసుతో స్థలాన్ని కేటాయించిన మల్లారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి శివకుమార్ లకు అయ్యప్ప ఆశీస్సులు ఉండాలని కోరారు.



అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన జడ్పీ చైర్పర్సన్ సునీత మహేందర్ రెడ్డి.

## పితృ వాక్య పరిపాలకుడు శ్రీరాముడు

### మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్



వికారాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 22)ః అయోధ్య భవ్య రామ మందిరంలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా వివిధ దేవాలయాలలో నిర్వహించిన ప్రత్యేక పూజలలో వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డితో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ దంపతులు పాల్గొన్నారు. అన్ని దేవాలయాలలో ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని అంగ రంగ వైభవంగా నిర్వహించిన నిర్వాహకులందరికి మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేశ్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియ చేశారు.

# అంతా రామమయం

మొదటి పేజి తరువాయి

యువకులు తమ వాహనాలకు జై శ్రీరామ్ పేరిట గల జెండాలను కట్టుకుని జై శ్రీరామ్ నినాదాలతో భారీ ఎత్తున ర్యాలీలు నిర్వహించారు. ఇళ్ళకు శ్రీరాముడి చిత్రాల్తో కూడిన జెండాల్లో అలంకరణలు చేశారు. భవ్యధామమైన అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవ దృశ్యాల్ని ముందుగానే ఏర్పాటు చేసుకున్న ఎల్ఈడీ స్క్రీన్ లలో, ఫోన్లలో, టీవీలలో వీక్షించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రత్యక్ష ప్రసారాల్ని వీక్షించేందుకుగాను ఉద్యోగులు సోమవారం విధులకు సెలవులు పెట్టేశారు. అయితే పలువురు తల్లిదండ్రులు విద్యార్థుల్ని స్వయంగా సోమవారం డుమ్మా కొట్టించి పిల్లలకు శ్రీరాముని కథ చెప్తూ లైవ్ వీక్షించారు. సకల కళాభిగుణ రాముడు పుట్టిన చోట బాలరాముడి విగ్రహావిష్కరణ దృశ్యాల్ని కనీసం టీవీలోనైనా చూసే భాగ్యం ఈ తరానికి కలగడం ప్రతి ఒక్కరు తమ పూర్వ జన్మసుకృతంగా భావిస్తున్నారు. మండల వ్యాప్తంగా సోమవారం వినిపించిన నామం అయోధ్య. అయోధ్యను ఇక్కడెవరూ ఓ పట్టణంగానో లేక రాముడు జన్మించిన స్థలంగానో భావించడం లేదు. అయోధ్యంటే తమ హృదయంగా పరిగణించారు. రాముడు నడయాడిన నేలలో జరుగుతున్న గొప్ప సంబరాన్ని ఈ శతాబ్దానికే అతిగొప్ప ఉత్సవంగా భావించారు.

## ఖేలో ఇండియా ఉమెన్స్ కిక్ బాక్సింగ్లో సత్తా చాటిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



విద్యార్థిని అభినందిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(జనవరి22):ఖేలో ఇండియా ఉమెన్స్ కిక్ బాక్సింగ్ పోటీలలో జాతీయ స్థాయిలో జిల్లా నుంచి కేజీబీవీ బొమ్మరాస్పేట్ కు చెందిన నలుగురు విద్యార్థినులు ఏ వైష్ణవి 8క్లాస్ గోల్డ్ మెడల్, పీ.నందిని 8క్లాస్ సిల్వర్ మెడల్, ఎస్. నవిత 8క్లాస్ సిల్వర్ మెడల్, ఎన్ నందిని 9క్లాస్ బ్రోన్స్ మెడల్ లను సాధించారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈనెల 20, 21 తేదీలలో హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియం వేదికగా నిర్వహించిన ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ పోటీలలో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ ని గెలుచుకున్నందున ఈ సందర్భంగా వీరిని ఈరోజు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారిని రేణుకా దేవి విజేతలైన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. కేజీబీవీ ఎస్ఓ శ్రీమతి రాధిక, కోచ్ సాయిలు మాస్టర్ను అభినందించారు.

## సదరం క్యాంప్కు హాజరయ్యే వారు నేటి నుంచి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలి

★వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి22): వికలాంగులకు సదరం క్యాంపుకు సంబంధించి 23వ తేదీ నుండి మీసేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24, 30,31వ తేదీల్లో తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించే క్యాంపులకు స్లాట్ బుక్ చేసుకున్నవారు అంగవైకల్యం, బుద్ధి మాంధ్యత, చెవుడు, మూగ గల దరఖాస్తుదారులు హాజరుకావాలని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈనెల 27, 30 వ తేదీల్లో వికారాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో నిర్వహించే క్యాంపులకు అంగ వైకల్యం,అంధులు హాజరుకావాలన్నా రు. ఈ క్యాంపులకు గత సదరం క్యాంప్ సర్టిఫికెట్ పొంది సర్టిఫికేట్ కాల పరిమితి అయి పోయిన వారితోపాటు కొత్తగా స్లాట్ బుక్ చేసు కొన్న వారు హాజరు కావాలని తెలిపారు.

# అయోధ్యలో శ్రీరామ జన్మ మందిర నిర్మాణం సంతోషకరం



మోమిన్పేట్, మేజర్ న్యూస్ (జనవరి 22): అయోధ్య శ్రీరాముని భవ్య మందిరంలో శ్రీరామ విగ్రహ ప్రాణప్రతిష్టాపన సందర్భంగామొరంగ పల్లి గ్రామంలో శ్రీ హనుమాన్ మందిర్ లోఆంజనేయ స్వామికి అభిషేకం నిర్వహించారు. శ్రీ సీతారామ చంద్ర స్వామిచిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతి నోట రామనామ స్మరణతో రాముల వారి చిత్రపటాన్ని రథంపై హనుమాన్ మందిర్ నుండి దుర్గామాత మందిర్ వరకు మరియు గ్రామంలో శ్రీ రాములవారి ని ఊరేగిస్తూ జైశ్రీరామ్ అంటూ భజనలు చేస్తూ చిన్నలు పెద్దలు మహిళలు భక్తిశ్రద్ధలతో సంతోషంతో ఊరేగింపులో పాల్గొ ని ప్రత్యేక పూజలు చేసి అక్షంతలు తన తల పైన చల్లుకున్న రు అనంతరం అన్న వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ప్రతి ఇంటిలో ఐదు జ్యోతులు వెలగించి అక్షంతలు తల పైన వేసుకున్నారు. అదేవిధంగా మండల పరిధిలో ని గ్రామలలో శ్రీరామ చంద్రమూర్తి ప్రాణ ప్రతిష్టాపన పురస్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఓగు మల్లయ్య, మణెయ్య, యాదవ్. పి మలరెడ్డి, పాండురంగారెడ్డి, పీజీ మల్లయ్య, భజన భక్తులు గ్రామస్తులు యువకులు మహిళలుతదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థల నుంచి దరఖాస్తులు ఆహ్వానం

**జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డా: టి. రఘునాథ స్వామి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( జనవరి,22): జిల్లాలో భ్రూణ హత్యల నియంత్రణ చట్టం అమలుకు, గర్భస్థ లింగ నిర్ధార పరీక్షా కేంద్రాలను ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ, సలహాలు, సూచనలివ్వడానికి, జిల్లా కమిటీలో పని చేయడానికి గానూ ప్రభుత్వ గుర్తింపు పొందిన జిల్లాలోని స్వచ్ఛంద సంస్థల సభ్యుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మేడ్చల్-మల్కా జిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: టి. రఘునాథ స్వామి తెలిపారు. ఆసక్తి గల స్వచ్ఛంద సంస్థలు ఈ నెల 23 వ,తేది నుంచి 27 వ,తేదీ సాయంత్రం 5 గంటలలోగా కలెక్టరే ట్లోని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలోని, మాస్ మీడియా విభాగంలో సంప్రదించాలన్నారు. ఇందుకు గానూ స్వచ్ఛంద సంస్థ రిజిస్ట్రేషన్కు సంబంధించిన పూర్తి ధృవపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర సమాచారం కోసం డిప్యూటీ డెమో వి. అంజయ్య (9490138813)ను సంప్రదించవచ్చని కూడా ఆయన సూచించారు.

## బుద్లపూర్లో అన్నదానం కార్యక్రమం



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 22):

దోమ మండల పరిధిలోని బుద్లపూర్ గ్రామంలోని హనుమాన్ టెంపుల్ దగ్గర పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కె. నర్సప్ప, ఆర్. గోవర్ధన్, కిషన్ స్వామి, కె. యాదగిరి, బి.లక్ష్మయ్య, కె. నరేష్, డి. ఆంజనేయులు, కె. నర్సిములు, డి. శశికుమార్, ఎ గణేష్ ఎల్, శ్రీనివాస్, డి. అనిల్. బి. నరహరి తుల్జా, బాబు, లక్ష్మణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జనవరి,22):మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 23న (మంగళవారం) జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ శరత్ చంద్రారెడ్డి అధ్యక్షతన ఉదయం 10.30 గంటలకు ఈ సమావేశం జరుగుతుందని సీఈవో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ గౌతమ్తో పాటు జిల్లా స్థాయి అధికారులు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని జడ్పీటీసీలు, అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని సీఈవో దేవసహాయం స్పష్టం చేశారు.

## డిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన మల్లు రవిని మర్యాద పూర్వకంగా కలసిన పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు



మల్లు రవిని కలసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

ఘట్కేసర్ రూరల్, మేజర్న్యూస్(జనవరి 22) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లు రవిని పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఆ పార్టీ నాయకులు రవిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మండల అధ్యక్షుడు కర్రె రాజేష్, పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎర్రా రాజు, మున్సిపాలిటీ రెండవ వార్డు అధ్యక్షుడు పోలగోని సహదేవ్ గౌడ్, నారపల్లి సీనియర్ నాయకులు మహమ్మద్ యూసుఫ్, చౌదరిగూడ అధ్యక్షుడు కట్ట అంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఊటుపల్లి గ్రామంలో ఘనంగా శ్రీ రాముని ఉత్సవాలు



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 22): దోమ మండల పరిధిలోని ఊటుపల్లి గ్రామ పంచాయతీలో అయోధ్యలో శ్రీ బాల రామ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించు కొని ఊటుపల్లిలో ఉత్సవాలు ఉదయాన్నే ప్రారంభమయ్యాయి. ఉత్సవాలలో భాగంగా గ్రామస్థుల సమక్షంలో శ్రీ ఆంజనేయ స్వామి అభిషేకం, శ్రీ సీత లక్ష్మణ వాయుపుత్ర సహిత రామచంద్రుల అభిషేకం అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో గ్రామస్థులు నృత్యాలతో ఊరేగింపు నిర్వహించారు. శ్రీ రామ శాంతి హోమం నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు

● ఫిబ్రవరి 1 నుంచి ప్రాక్టికల్స్ ● ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గం. ల వరకు పరీక్ష ● మార్చి 19తో పరీక్షలు పూర్తి ● మేడ్చల్ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల్లో 1,31,460 మంది విద్యార్థులు ● పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి ● మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జనవరి,22):మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల వసతులు సమకూర్చి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, ఈ విషయంలో ఇప్పటి నుంచే పరీక్ష కేంద్రాలకు సంబంధించి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. ఫిబ్రవరి 28వ, తేదీ నుంచి మార్చి 19వ, తేదీ వరకు జరగనున్న పరీక్షల నేపథ్యంలో ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి జిల్లాసంబంధిత శాఖల అధికారులు, సిబ్బందితో ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు థియరీ, ఎథిక్స్, ఎన్విరాన్మెంటల్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఆధ్వర్యంలో ఈ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 28వ, తేదీ నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రాక్టికల్స్ పరీక్షలు ఫిబ్రవరి 1వ, తేదీ నుంచి 15వ, తేదీ వరకు రెండు సెషన్లలో మూడు స్పెల్స్ లో జరుగుతాయని దీనికి గాను జిల్లా వ్యాప్తంగా జనరల్, ప్రాక్టికల్స్, ఒకేషనల్ కోర్సులకు పరీక్షలు ఉంటాయని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి వివరించారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు గాను జిల్లాలో ప్రథమ సంవత్సరంలో జనరల్ విభాగానికి సంబంధించి 64,788 మంది విద్యార్థులు, ఒకేషనల్ కోర్సులో 1,1,72 మంది...మొత్తం 65,965 మంది పరీక్షలు రాస్తారని... అలాగే ద్వితీయ సంవత్సరంలో జనరల్లో 64,183 మంది విద్యార్థులు, ఒకేషనల్ కోర్సులో 1,312 మొత్తం 65495 మంది పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల్లో జనరల్ విభాగానికి సంబంధించి మొత్తం 1,28,971 మంది విద్యార్థులు, ఒకేషనల్ కోర్సులో మొత్తం 2,489 మంది మొత్తంగా 1,31,460 విద్యార్థులు విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ఇంటర్మీడియట్ పరీక్షలకు గాను జిల్లా వ్యాప్తంగా 140 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని... అందులో 4 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు కాగా... మరో 136 ప్రైవేట్ అన్ ఎయిడెడ్ జూనియర్ కాలేజీల్లో పరీక్షలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. దీనికి సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎం. కిషన్, జిల్లా విద్యాశాఖ అధికారిణి విజయకుమారి, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జర్మనీ, జపాన్‌లలో నర్సింగ్ ఉద్యోగాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా ఉపాధి,కల్పన శాఖ అధికారిణి ఎం.వై.నిర్మల**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జనవరి, 22): తెలంగాణ ప్రభుత్వం కార్మిక, ఉపాధి, శిక్షణ కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్డ్, రిక్రూట్మెంట్ ఏజెన్సీ అయిన తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్), జపాన్, జర్మనీ దేశాలలో నర్సింగ్ ఉద్యోగ అవకాశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోందని జిల్లా ఉపాధి,కల్పన శాఖ అధికారిణి ఎం.వై.నిర్మల తెలిపారు. అభ్యర్థులు22-30 సంవత్సరాల మధ్య వయస్కు లైన, బి.ఎస్సీ. నర్సింగ్, జీఎన్ఎం, ఏ.ఎన్.ఎం డిప్లొమా హోల్డర్లు, జపాన్‌లో నర్సింగ్ ఉద్యోగ అవకాశాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అలాగే, విజయవంతంగా స్థానం పొందిన అభ్యర్థులు నెలకు రూ. 1.5 నుంచి రూ. 1.8 లక్షలు పొందుతారన్నారు. జర్మనీలో నర్సింగ్ అప్రెంటీస్ షిప్ ప్రోగ్రామ్ కోసం 18-28 సంవత్సరాల వయస్సులో ఇంటర్మీడియట్లో 60 శాతం లేదా అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. జర్మనీలో విజయవంతమైన ప్లేస్మెంట్స్ అభ్యర్థులు శిక్షణ సమయంలో నెలకు లక్ష స్టైపెండ్, ఉద్యోగ నియామకం తర్వాత నెలకు రూ. 3 లక్షల జీతం పొందుతారన్నారు. జపనీస్, జర్మన్ భాషలపై రెసిడెన్షియల్ శిక్షణ, అలాగే జపాన్, జర్మనీలలో పని చేయడానికి అవసరమైన వృత్తిపరమైన నైపుణ్యాలు ఎంపికైన అభ్యర్థులకు తర్వాత హైదరాబాద్ లో శిక్షణ అందించబడుతుంది. ఆసక్తి గల అభ్యర్థులు తమ రెజ్యూమ్ ను tomcom.germany@gmail.com కు మెయిల్ చేయాలన్నారు. అదనపు వివరాలకు 8919047600, 9573945684, 6302292450 లకు సంప్రదించవచ్చని ఆమె తెలిపారు.

# అయోధ్య మహోత్సవం.. ర్యాలీలు, ఆలయాల్లో పూజలు



అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా కొడంగల్‌లో ర్యాలీ

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 22): అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా కొడంగల్ పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో హిందు సంఘాల సభ్యులు, భక్తులు, యువకులు ర్యాలీలు నిర్వహించారు. సోమవారం కొడంగల్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి అంబేడ్కర్ చౌరస్తా మీదుగా భక్తులు శ్రీరాముడి విగ్రహాలతో అభయాంజనేయస్వామి ఆలయం వరకు శోభయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువకులు, శోభయాత్రలతో శివనామస్మరణతో మారుమోగించారు. మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని రామనామ భజనలు చేశారు. అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రతిష్టను వీక్షించేందుకు కొడంగల్‌లో మండలంలో భారీ స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హిందు సంఘాల సభ్యులు, యువకులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## తాండూరు ప్రాంతంలో ఘనంగా జరిగిన శ్రీరాములు వారి పూజ కార్యక్రమాలు

● ఎక్కడ చూసినా పండుగ వాతావరణం
● పూజల్లో పాల్గొన్న పలువురు ప్రముఖులు



తాండూరు లో జరిగిన పూజ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 22): అయోధ్యలో సోమవారం నాడు జరిగిన బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట ను పురస్కరించుకొని తాండూరు పట్టణంతో పాటు వివిధ మండలాల పరిధిలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు చేశారు. తాండూరు పట్టణములో ఎక్కడ చూసినా పండుగ వాతావరణం కనిపించింది. పలు దేవాలయాల్లో పూజలు నిర్వహించి అభిషేకం చేశారు. వివిధ చోట్ల జరిగిన కార్యక్రమాల్లో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, బీసీ కమిషన్ మెంబర్ శుభ ప్రద పటేల్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రామాలయ నిర్మాణం చరిత్రాత్మకం అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడి లు పేర్కొన్నారు.

# శ్రీరాముడి పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



శ్రీరాముడి పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 22): కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సోమవారం స్థానిక అభయాంజనేయస్వామి ఆలయ ఆవరణలో నిర్వహించిన సీతారాముల పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సీతారాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాముడి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళాల ఉండాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, జడ్పీటీసీ కోట్ల మహిపాల్, వైద్యులు రవీంద్రయాదవ్, జగన్‌మోహన్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామివివేకాంద విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



స్వామి వివేకానంద విగ్రహ ఏర్పాటుకు భూమి పూజలో పాల్గొన్న ఛత్రపతి శివాజీ యూత్ కమిటీ సభ్యులు, నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 22): కొడంగల్ పట్టణ శివారులో ఎన్కెపల్లి గ్రామానికి వెళ్లే మూలమలుపు దగ్గర స్వామి వివేకానంద విగ్రహ ఏర్పాటుకు ఎన్కెపల్లి గ్రామానికి చెందిన ఛత్రపతి శివాజీ యూత్ కమిటీ సభ్యులు సోమవారం భూమి పూజ చేశారు. ఆ ప్రాంతాన్ని వివేకానంద చౌక్‌గా నామకరణం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు వడ్ల సురేంద్రచారి, పట్లోళ్ల రాజశేఖర్‌రెడ్డి, పూజారి నర్సిములు, సంగెం రాములు, పెద్ద కురువ శేఖర్, బలిజ చంద్రశేఖర్, కురువ లక్ష్మప్ప, కురువ రమేశ్, అంబటి రమేశ్, వడ్డె వెంకటయ్య, సంగెం అంజి, బోయిని క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మక్కా మస్జీద్‌లో ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు



మక్కా మస్జీద్‌లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 22): కొడంగల్ పట్టణంలోని మక్కా మస్జీద్‌లో సోమవారం సాయంత్రం ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దేశంలో శాంతి సామరస్యాలు వెల్లి విరియాలని ముస్లిం మత పెద్దలు అబ్దుల్ కరీం ఆధ్వర్యంలో ఎస్ఎం.గౌసన్, ఎండీ.వాజీద్, షేక్ సాబేర్ హుసేన్, ఎండీ. హబీబ్, షేక్ ఆదిల్, ఎండీ.సిరాజుద్దీన్, రహమత్‌ఖాన్, రుకోద్దీన్, ఎండీ.మక్బూద్ హుసేన్, షేక్ ఖాలీద్, ఎండీ.ఆమేర్ హుసేన్, ఎండీ.జాహేద్ హుసేన్, ఎండీ.అబ్దుల్ రషీద్, సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రీ తదితరులు ప్రార్థనలు నిర్వహించారు.

# అయోధ్యలో అద్భుత ఘటం ఆవిష్కృతం

● అయోధ్య ఉత్సవాలు జుంటుపల్లి శ్రీరాములు క్షేత్రంలో పొంగిన భక్తి భావం ● పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్



యాలాల్, మేజర్ న్యూస్ (జనవరి 22)ః యాలాల మండలం: పరిధిలోని సోమ వారం దేశం కోసం ధర్మం కోసం అయోధ్యలో బాలరాముని విగ్రహా ప్రాణ ప్రతిష్ఠ జరుగుతున్న శుభ సందర్భంగా జుంటుపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన ములో ప్రత్యేక పూజలు అభిషేకము పల్లకి సేవ మహోత్సవాలు బ్రహ్మాండంగా ఆ ప్రాంతమంతా రామనామ స్మరణతో మారు మ్రోగింది. జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ భక్త మహాశయులు వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలిరావడం జాతర మహోత్సవాన్ని తలపించింది. సీతారామచంద్రుని యొక్క దివ్యమైనటు వంటి రూపాన్ని ఎల్ఈడి లైన్ ద్వారా ప్రత్యక్ష ప్రచారం తిలకిస్తూ అయోధ్యని రాములవారి సన్నిధికి వచ్చినట్లు అనిపించింది ఆ ప్రాంతం అంతా ఎన్నో పూర్వ జన్మల సుకృతము ఈ దర్శనము అంటూ జుంటుపల్లి రామస్వామిని దర్శించు కున్నారు. తాండూరు నియోజకవర్గంలోని అతి పురాతనమైన టువంటి సీతారామచంద్ర స్వాముల ఆలయం ఇక్కడ కోరికలు కోరుకుంటే వెంటనే పలిస్తాయి అని ప్రజల నమ్మకం. అటు భద్రాద్రి తర్వాత ఇక్కడ జుంటుపల్లి శ్రీ సీతారామచంద్ర స్వాములవారి ఈ కార్యక్రమాల్లో తాండూరు ముఖ్య ప్రముఖులు పాల్గొన్నారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, తెలంగాణ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద పటేల్, కొడంగల్ మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి, తాండూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సునీత సంపత్, యాలాల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా,మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కరణం పురుషోత్తం రావు,వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు యువ నాయకులు యాలాల మండల బిసి సంఘం అధ్యక్షులు చెన్నారం లక్ష్మణాచారి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైలెట్.



అయోధ్యా బాల రాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా సోమవారం అహ్మద్ గూడ లోని శ్రీ దాసంజనేయ స్వామి ఆలయం లో శ్రీ రాముల వారికి ప్రత్యేక పూజ కార్యక్రమం జరిగింది. ఈ మేరకు కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్ గౌడ్ దంపతులు, వి. నర్సింహ గౌడ్, జి యాదగిరి గౌడ్, రాజు ముదిరాజ్, బాల్ రెడ్డి, గోవింద్ సింగ్, గ్రామ పెద్దలు యువకులు మహిళలు పాల్గొన్నారు. **కీసర, మేజర్ న్యూస్:**

## అపూర్వ ఘట్టాన్ని స్వాగతించిన దోమ ప్రజలు సర్పంచ్ కె రాజిరెడ్డి



జెండా ఆవిష్కరణలో సర్పంచ్ కె.రాజిరెడ్డి

దోమ, మేజర్ న్యూస్ (జనవరి 22)ః అయోధ్యలో బల రాముడి ప్రాణప్రతిష్ట అపూర్వ ఘట్టాన్ని దోమ ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో స్వాగతించారని దోమ సర్పంచ్ కె రాజిరెడ్డి తెలిపారు. ఆదివారం నుండే ఆలయాల శుద్ధి అలంకరణలతో ప్రారంభం అయిన కార్యక్రమాలు, సోమవారము మధ్యాహ్నం వరకు దోమలోని హనుమాన్ ఆలయాల్లో ప్రజలు పెద్దయెత్తున జరిగిన పూజా కార్యక్రమల్లో పాల్గోన్నారు. గ్రామం అంత కాషాయ మయంగ మారింది అన్నదానాలు జరిపారు. నేతాజీ నగర్ ప్రాంతం లోని ఆలయం దగ్గర కాషయపు జెండాను సర్పంచ్ కె.రాజిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, బుచ్చయ్య, అయోధ్య రామాలయ కమిటీ సభ్యులు, టి. రమేశ్,జీ బందయ్య,జీ వెంకటేష్, మహేష్, శివ, మహిపాల్,ఆంజి,సంజీవ్, గణేశ్, నారాయణ,హరీష్, యువకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జై శ్రీరామ్ నినాదాలు ఊపందుకున్నాయి ఆలయంలో జరిగిన శ్రీరాముల వారి పూజా కార్యక్రమాల్లో బంగ్లా వెంకటయ్య, నరేందర్ రెడ్డి, పంచాయతీ సభ్యులు మహిళా మనులు తదితరులు పాల్గోన్నారు.



మంగళహారతులు స్వీకరిస్తున్న దృశ్యం.

### అయోధ్య రామ మందిరం ప్రారంభం సందర్భంగా

## అన్నోజిగూడలో వైభవంగా స్వామి వారి ఊరేగింపు

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 22) : అయోధ్య రామమందిరం ప్రారంభం, బాలరాముడికి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా పోచారం మున్సిపాలిటీలోని శ్రీ గాయత్రీ దేవాలయం నుండి అయ్యప్ప దేవాలయం వరకు స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం వైభవంగా జరిపారు. ఈ మేరకు అయ్యప్ప దేవాలయం ఆవరణలో మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, నల్లవెల్లి లక్ష్మీ శేఖర్, బాలగోని వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ బాలగోని చిన్న నర్సింహా గౌడ్, బిజేపి ఎస్టీ మోర్చ జాతీయ కార్యవర్గం సభ్యులు నానావత్ భిక్కునాథ్ నాయక్, నాయకులు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, పోలగోని వెంకట స్వామి, అల్వాల దర్శన్, కాసుల దానయ్య, శంకర్ రెడ్డి, కె.ఎం.రెడ్డి, సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, నల్లవెల్లి రమేష్, రాధారం యాదగిరి, శ్రీశైలం, పెంటయ్య, సత్యం గౌడ్, సురేష్ నాయక్, తౌర్యానాయక్, శ్రీకాంత్, నల్లవెల్లి మురళి, శ్రీధర్, ఇసుక రాఘవేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



స్వామి వారి ఊరేగింపులో నాయకులు.

### జుంటుపల్లి శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయంలో

## అంగరంగ వైభవంగా అయోధ్య ఉత్సవాలు

● అయోధ్య రాములోరి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఎల్ఈడి ద్వారా ప్రత్యక్ష ప్రచారం
● వీక్షించిన రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభ ప్రద్ పటేల్
● లడ్డు ప్రసాదం వితరణ చేసిన ఎఫ్ ఎస్ గిరి పూణే శ్రీరాముడు భక్తుడు



యాలాల్,మేజర్ న్యూస్ (జనవరి 22)ః అయోధ్యలో జరిగిన రామ్ లల్లా విగ్రహా ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం సంధర్భంగా జుంటుపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా అయోధ్య ఉత్సవాలు ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలలో రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు ఎన్.శుభప్రద్ పటేల్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా జుంటుపల్లి సీతారాముల వారి దేవాలయంలో సీతారాముల వారి విగ్రహాలకు అభిషేకం, పల్లకి సేవ సేవలు చేసి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. అనంతరం అయోధ్య రాములోరి ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని ప్రజలతో మమేకమై ప్రజల మధ్య క్రింద కూర్చొని తిలకించారు. అనంతరం జరిగిన బెన్నూర్ గ్రామానికి చెందిన దాసరి వెంకటయ్య వారి కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. వేలాదిక తరలివచ్చిన భక్తులు. ఈ సంధర్భంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ... అయోధ్య రామాయ నిర్మాణం చారిత్రాత్మక మని, తాండూరు నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయన రాముల వారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ పి చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్,మాజీ ఎంపీపీ,సీనియర్ నాయకులు కరణం పురుషోత్తం రావు, జుంటుపల్లి సీతారామ చంద్ర స్వామి దేవాలయం చైర్మన్ జై హనుమంత రావు, పార్థసారథి రావు,అలయ మేనేజర్ బాలరాజ్, కుటుంబ సభ్యులు, జుంటుపల్లి సర్పంచ్ వెంకట్ రెడ్డి, అక్కంపల్లి సర్పంచ్ లక్ష్మి నారాయణ, ఎన్ ఎస్ పి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు భాను,విజయ్,ప్రశాంత్,నరేష్ గౌడ్ ,లక్ష్మణ్ చారి ,ప్రకాష్ గౌడ్ , వెంకటప్ప శాంతప్ప తదితరులు పాల్గొన్నారు.



## 108 ఈఎంఆర్ఐలో అవకాశాలు

కీసర,మేజర్ న్యూస్:ఈఎంఆర్ఐ–హెచ్ఈఆర్ఎఫ్‌లో ఆపరేషన్స్ ఎక్జిక్యూటివ్ గా పని చేయటానికి అభ్యర్థుల నుంచి నేరుగా దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా ప్రోగ్రాం అధికారి షేక్ జాన్ షాహిద్ తెలిపారు. దానికి గాను
**అర్హతలు:** ఏదేని బి.టెక్ ఉత్తిర్నులు.
**అనుభవం:** 0–1 సంవత్సరాలు.
**ఉద్యోగం హెూదా:** ఆపరేషన్స్ ఎక్జిక్యూటివ్.
**ఇంటర్వ్యూ నిర్వహించు ప్రదేశం:** ఈ.ఎం.అర్.ఐ కార్యాలయం దేవరయంజల్, గుండ్లపోచంపల్లీ, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా.
**తేదీ:** 23 జనవరి – 25 జనవరి వరకు
**సమయం:** ఉదయం 10:00 నుంచి సాయంత్రం 04:00 వరకు.
ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటాను recruitment@emri.in కు ఈమెయిల్ ద్వారా పంపగలరు. ఎంపిక అయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించు సమయం ఫోన్ ద్వారా తెలుపబడునన్నారు.

## ఘనంగా శ్రీరామ శోభా యాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అయోధ్య శ్రీ రామ మందిరంలో శ్రీ బాలరాముని విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ శుభసందర్భంగా జగద్గిరిగుట్ట సగర సంగం ఆధ్వర్యంలో సోమవారం శ్రీరామ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. జగద్గిరిగుట్ట శిరిడి హిల్స్ సగర సంగం కార్యాలయంలో ముందుగా సగరుల కుల గురువు భగీరథ మహర్షికి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, తో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, అనంతరం సగర యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీరామ శోభాయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కోట్లాది మంది భారతీయుల సుందర స్వప్నం అయోధ్య శ్రీ రామ మందిర భవ్యక్షేత్రం ప్రారంభోత్సవం శుభసందర్భంగా అయోధ్య రామ మందిరంలో శ్రీ బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన మహోత్సవ దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని తెలిపార. ఎన్నో ఏండ్ల కళ నెరవేరిన శుభతరుణం అని అన్నారు. ఆ శ్రీ రాముని కృాపా కటాక్షాలు ప్రజలందరి పై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. సగరుల కుల గురువైన అపర భగీరథ మహర్షి వంశానికి చెందిన సగరులు శ్రీరామ శోభాయాత్రను అయోధ్య శ్రీ రామ మందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శ్రీరామశోభయాత్ర నిర్వహించడం అభినందనీయం అన్నారు. అధ్యాత్మిక శోభ సంతరించుకున్న వేళ ,వాడ వాడ ల రామయ్య భజనలతో మారుమోగుతున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారువు, వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, తెలంగాణ సగర సంగం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, సాగర సంగం అధ్యక్షులు అస్కాని కొండయ్య సాగర్, ప్రధాన కార్యదర్శి ఆస్కాని శ్రీనివాస్ సాగర్, కోశాధికారి కొమ్ముల రాజేష్ సాగర్, మహిళా సంఘం అధ్యక్షురాలు ఆస్కానీ తిరుపతమ్మ, ప్రధాన కార్యదర్శి ఆర్ డి శాంత సాగర్, కోశాధికారి హేమలత సాగర్, యువజన సంఘం అధ్యక్షులు గిన్నె రాముసాగర్, ప్రధాన కార్యదర్శి ఆర్. చంద్రమోహన్ సాగర్, కోశాధికారి భాస్కర్ సాగర్ స్టీరింగ్ కమిటీ నాయకులు గౌరవ సలహాదారులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులుగా రావిరాల సుదర్శన్ నియామకం



జవహర్ నగర్, మేజర్న్యూస్: శ్రీభక్త మార్కండేయ పద్మశాలి సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ దమ్మాయిగుడ సంఘం నూతన అధ్యక్షులుగా రావిరాల సుదర్శన్ నియమితులయ్యారు. ఆదివారం సాయంత్రం దమ్మాయిగూడలోని శ్రీభక్త మార్కండేయ పద్మశాలి సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యలయంలో సంఘం సభ్యుల సమావేశం నిర్వహించారు. ఎన్నికల అధికారులు శ్రీరాం జనార్ధన్, మేక సుధాకర్ల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఉపాధ్యక్షులుగా మంత్రి గోవర్ధన్, సీత మార్కండేయ, ప్రధాన కార్యదర్శిగా గుజ్జ శ్రీనివాస్, కోశాధికారిగా ఆలే పాండురంగ, సహాయ కార్యదర్శులుగా తడుక కృష్ణ, కొడెం రామారావు, కార్యనిర్వహక కార్యదర్శులుగా ఇరుకుల ఉమా మహేశ్వర్, ఎదిరె వెంకటస్వామి, గౌరవ అధ్యక్షులుగా బల్ల భూమయ్య, సబ్బని రామకృష్ణ, సలహదారులుగా కుడికాల ప్రేం కిషోర్, శ్రీరాం జనార్ధన్, మేక సుధాకర్, సామల సురేష్, గుండ్ల శంకరయ్య, కార్యవర్గ సభ్యులుగా రావిరాల లక్ష్మినారయణ, డాక్టర్ పిట్టల వెంకటేష్, పున్న పద్మనాభం, సీత శశిధర్, మంతూరి శ్రీనివాసులను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షులు రావిరాల సుదర్శన్ మాట్లాడుతూ... పద్మశాలీల సంక్షేమానికి పాటుపడదామన్నారు. పద్మశాలి సంఘం అభివృద్ధికి తన శక్తి మేరకు పనిచేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఎన్నుకున్న సంఘం పెద్దలు, సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు పూర్తి చేయాలి

### -కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పరిధిలోని గోకుల్ ఎంక్లేవ్ ఫేస్ 2 లో హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ నిధులు నుండి మంజూరైన 8 లక్షల 75 వేల రూపాయలు నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతను పూర్తి చేయాలని హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారి శ్రీనివాస్ రెడ్డి కి సూచించారు. కార్యక్రమంలో గోకుల్ ఎంక్లేవ్ ఫేస్ 2 సంక్షేమ సంఘం అధ్యక్షుడు కాయితి జగన్మోహన్ రెడ్డి ,అశోక్ రావు, శంకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి ,స్థానిక నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,డేరంగుల కృాఎష్ణ ,మమతా, మల్లేష్ గౌడ్, రామచందర్ నాయక్, జానకిరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు





అయోధ్య రామ మందిరంలో శ్రీ బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ నూతనంగా నిర్మించిన శ్రీ షిరిడి సాయి బాబా దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నసమరాధన చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, భక్తులు పాల్గొన్నారు.



అయోధ్యలో శ్రీరాముని శ్రీ బాల రాముని విగ్రహ పునః ప్రతిష్ట సందర్భంగా ఫతేనగర్ డివిజన్లో పండగ వాతావరణం నెలకొంది. వాడవాడల అన్నదాన కార్యక్రమాలు భగవంతుని శ్రీరాముని నామస్మరణతో పండుగ వాతావరణం లాగా కొనసాగింది. ఈ సందర్భంగా ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ సతీష్ గౌడ్ వివిధ బస్తీలు కాలనీలో పర్యటించి రాముని ప్రత్యేక పూజలు పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## శ్రీ రాముడి పూజలో పాల్గొన్న కోట్ల లడ్డు పటేల్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ::అయోధ్య శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా ఐ.ఎస్ సదన్ డివిజన్లో సోమవారం రామ్, లక్ష్మణ్, రాజు ఆధ్వర్యంలో శ్రీ రాముడి పూజలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోట్ల లడ్డు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ రాముడి ఆశీస్సులు యాకుత్పురా అసెంబ్లీ ప్రజాలకు. ఐ.ఎస్ సదన్ డివిజన్ ప్రజలకు ప్రతి ఒకరి మీద ఉండాలి అని తెలియజేశారు. సంవత్సరం 2024 ప్రతి ఒకరికి సుఖశాంతులతో ఉండాలని కోరారు.

## ఈ రోజు చరిత్రలో నిలిచిపోతుంది : లోక్‌దళ్

అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః చరిత్రలో ఈ రోజు నిలిచిపోతుందని భారత జాతీయ లోక్‌దళ్ రాష్ట్ర అధ్యక్షుడు పుళ్లూరి వెంకట రాజేశ్వర్ రావు అన్నారు. ఈ మేరకు సోమ వారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కన్నుల పండువగా జరిగిందని, దీనికి ప్రధాని నరేంద్ర మోడీ, యూపీ సీఎం యోగి అధిత్యనాత్‌లు హిందువుల మనోభావాలను పెంపొం దించారని కొనియాడారు. వారి సంకల్పానికి దేశం యావత్తు గర్వించిందని తెలిపారు.

## నామాలగుండు వీరాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా సీతారాముల కళ్యాణం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: అయోధ్య రాముడి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా సోమవారం రోజున నామాలగుండు శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతా రాముల వారి కళ్యాణం నిర్వహించి తదుపరి సుమారు 2000 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ కాచం రాము, శంకర్, రాజు, హరి, భాస్కర్, శేఖర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బాల ఆంజనేయునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకుని బాగ్ అమీర్ లో బాల ఆంజనేయ దేవాలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలు గర్వించే రోజాని, ప్రతి హిందువులు ప్రత్యేక పూజలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ రావు, లచ్చుల్, శేఖర్, కమలాకర్, నర్సింగ్ రావు, రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యలో శ్రీ రామ భవ్య మందిర నిర్మాణం సంతోషదాయకం

● కౌన్సిలర్ అర్ధ. సుధాకర్ రెడ్డి





దోమ, మేజర్ న్యూస్ (జనవరి 22)ః అయోధ్య శ్రీ రాముని భవ్య మందిరంలో శ్రీ రామ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠపన సందర్భంగా వికారాబాద్ న్యూ గంజ్‌లో ఉన్న శ్రీ శ్రీ శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వరలయంలో కౌన్సిలర్ అర్ధ సుధాకర్ రెడ్డి శ్రీ సీతరాముల చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలతో కలిసి హనుమాన్ చాలీసా మరియు శ్రీ రామనామ నామాన్ని జపించిన అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వ్యక్తులపై కేసు నమోదు



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జనవరి 22)ః వికారాబాద్ ఆలంపల్లి గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 290, 291, 292 లో అక్రమంగా నిర్మాణాలు చేపట్టవద్దని నిన్న చెప్పిన విన కుండా నిర్మాణ చేపడుతున్న కోడి జంగయ్య, దుద్యల రామచంద్రయ్య వారి పైన చట్టపరంగా కేసు నమోదు చేయడం జరిగిందని తహసిల్దార్ లక్ష్మినారాయణ తెలిపారు. ఇంకెవరైనా అక్రమ నిర్మాణాలు ప్రభుత్వ భూమిలో చేపడితే వారిపైన కూడా చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## వాడవాడన అయోధ్య రామయ్య ఉత్సవాలు



ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 22)ః మరోవైపు అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవం సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని శ్రీరామ, హనుమాన్ ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ వీధుల గుండా శ్రీసీతారాముల వారిని ఊరేగింపు నిర్వహించారు. గ్రామాల్లో హిందువులు ఇంటింటా పూజలు ఇంళ్ల లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయోధ్య రామ ఉత్సవాలను పండగలా జరుపుకున్నారు. ఉదయం నుంచే తమ తమ ఇండ్లలో రాముని చిత్రపటాలను ఉంచి పూజలు నిర్వహించారు. వందల ఏండ్ల కల సాకారం కావడం పట్ల అయోధ్య ఉత్సవాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. అనంతరం దేవాలయాల వద్ద జరిగిన ఉత్సవాల్లో భక్తులు పాల్పంచుకున్నారు. ధారూర్ మండల కేంద్రంలో గ్రామ పెద్దలు సీతగారి లచ్చయ్య, లింగంపల్లి అశోక్ ముదిరాజ్, కావలి అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి యువజన సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందిస్తున్న యువజన సంఘ సభ్యులు.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 22)ః కుల్కచర్ల మండల కేంద్రంలోని స్ఫూర్తి యువజన సంఘం సభ్యుడైన గుడాల యాదయ్య అనారోగ్యంతో మరణించడంతో స్ఫూర్తి యువజన సంఘ సభ్యులు మృత్తిని కుటుంబానికి 17వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... నిరుపేద కుటుంబాలకు చెందిన పేదవారిని ఆదుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తలారి విజయ్ కుమార్, మాల సత్యం, మల్లెల మహేష్, గొల్ల ఆంజనేయులు, శ్రీనివాసులు, చాపల తిరుపతి, మాల వెంకటమ్మ, ఊరడి మైపాల్, తదితరులు పాల్గొన్నారు.



కొడంగల్ మండలంలోని ఖాజా అహ్మద్ పల్లి గ్రామంలో సోమవారం అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా శ్రీ రాముడి శోభయాత్ర నిర్వహించారు. గ్రామంలోని పుర విధుల మీదుగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాశప్ప, గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 22)

## శ్రీరాముని ప్రాణ ప్రతిష్ఠను రామ భక్తులతో వీక్షించిన కార్పొరేటర్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అయోధ్యలో జరుగుతున్న బాల శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని హిమాయత్ నగర్ డివిజన్లో రామభక్తులతో కలిసి కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ వీక్షించారు. 500 ఏండ్ల నాటి దేశ ప్రజల స్వప్నం నేడు నెరవేరుతున్నందుకు ఆనందంగా ఉందన్నారు. రాముడు పుట్టిన నేలపై బాల రాముని ప్రతిష్టించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ అన్నారు. డివిజన్లోని స్ట్రీట్ నెంబర్ 8, గౌడ హాస్టల్.. ప్రాంతాలలో ఉన్న రాముని గుడి వద్ద ఏర్పాటు చేసిన తెరపై రామ భక్తులతో కలిసి కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం శ్రీరాముడిని స్మరించుకుంటూ భక్తులందరికీ కార్పొరేటర్ దంపతులు అన్న, ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డివిజన్లోని వీధులన్నీ జైశ్రీరామ్ నినాదాలతో మారుమ్రోగాయి... ప్రతి ఒక్కరూ ఆనందంతో రామనామాన్ని స్మరిస్తూ రాముని ప్రాణ ప్రతిష్టను వేడుకలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, భక్తులు ,విశ్వాస పాత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జలమండలి ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):

జలమండలి ఇంజినీర్స్ అసోసియేషన్ (జేఈఏ) నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ఎండీ సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం. సత్యనారాయణ, డైరెక్టర్ ఆపరేషన్స్ – అజ్మీరా కృష్ణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, ఆపరేషన్స్ డైరెక్టర్ – 2, టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, జేఈఏ అధ్యక్షుడు రాజశఖర్, జనరల్ సెక్రటరీ హరిశంకర్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు తప్పనిసరిగా “ఆధార్“ ను అప్డేట్ చేసుకోవాలి



షామిర్ పేట,మేజర్ న్యూస్(జనవరి,22):ఆధార్ కార్డును ప్రతి ఒక్కరు తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలని సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ సికింద్రాబాద్ డివిజన్ అధికారి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. సోమవారం షామీర్పేట పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ మేళా ను సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ... పోస్టల్ సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా తపాలా సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ రాదేష్ కుమార్, పోస్టల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డికి సేవా పథకం

**- సీపీ అవినాష్ మహంతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న వెంకట్ రెడ్డి**



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 22) :విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన పోలీసు అధికారులకు ప్రభుత్వం ప్రత్యేక సేవా పతకాలను ప్రతి సంవత్సరం ప్రకటిస్తుంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించే గ్యాలంటరీ అవార్డుల మాదిరిగా అత్యుత్తమ సేవలందించే పోలీస్ అధికారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైతం గత కొన్నేళ్లుగా ఈ అవార్డులను అందిస్తుంది. ఈ అవార్డుల్లో భాగంగా మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న కుందూరు వెంకట్ రెడ్డి 2009 ఎస్ఐ బ్యాచ్ కు చెందిన వెంకట్ రెడ్డి గతంలో రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ విభాగంలో రెండు సంవత్సరాలు విధులు నిర్వహించారు. డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డికి ముక్కుసూటిగా వ్యవహరించే వ్యక్తిత్వం, నిజాయితీగల అధికారి అని పేరుంది. ఇందులో భాగంగానే ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి చేతుల మీదుగా సేవా పథకం అవార్డును సోమవారం కమిషనర్ కార్యాలయంలో అందుకున్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన రాంపూర్ గ్రామస్తులు



ఆర్థిక సహాయం అందిస్తున్న గ్రామస్తులు.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 22)ః

కుల్కచర్ల మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన బచ్చయ్య అనే వ్యక్తి హైదరాబాదులో మేస్త్రీ పని చేస్తూ ప్రమాదవశాత్తు కిందపడి కాలు విరిగి నడవలేని పరిస్థితిలో ఉండడంతో మానవత దృక్పథంతో రాంపూర్ గ్రామస్తులు బాధిత కుటుంబానికి 65వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి చెందిన వారిని ఆదుకునేందుకు గ్రామస్తులంతా ఒకటే ఆదుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ మంజుల గోపాల్ యాదవ్, ఎంపీటీసీ కడంపల్లి రఘు గౌడ్, గ్రామస్తులు చెక్కల తిరుపతయ్య, గండి లక్ష్మయ్య, మంచమోని చెన్నప్ప, నంచర్ల కృష్ణయ్య, చెక్కల రాములు, సుదర్శన్ కుమార్, గజ్జి వెంకటయ్య, వడ్డే నాగేష్, మాదాస్ శేఖర్, చెక్కల కృష్ణయ్య, ఎర్రగొల్ల రవి, ఎర్రగొల్ల బిచ్చన్న, ఎర్రగొల్ల గోపాల్, దండు నర్సింలు, సంపంగి గోపాల్, చాకలి నరసింహులు, మంగలి వాసు, పల్ల నర్సింలు, పల్ల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్ ఫోర్స్‌లో అగ్నివీర్ వాయుగా ఎంపికకు యువత ముందుండాలి

**• వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి22)ఃఎయిర్ ఫోర్సులో అగ్ని వీర్ వాయుగా ఎంపిక కొరకు జిల్లా యువత ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ గుర్ ప్రీత్ అత్వాల్, సికింద్రాబాద్ విభాగంతో కలసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... ఇంటర్మీడియట్ లేదా దానికి తత్సమాన విద్యార్హత గల విద్యార్థులు మ్యాథ్స్, ఫిజిక్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులలో 50 శాతం మార్కులు గల అభ్యర్థులు లేదా తత్సమాన డిప్లమా కోర్సు పూర్తి చేసిన వారు, 02 జనవరి, 2004 మరియు 02 జూలై, 2007 మధ్య జన్మించిన యువతీ యువకులు అగ్ని వేర్ వాయు ఎంపిక కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ జనవరి 17 నుండి 06 ఫిబ్రవరి, 2024 వరకు చేసుకోవాలన్నారు.ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ జనవరి 17 నుంచి ఫిబ్రవరి 6 వరకు జ్టిఇ:/ృజు జీఇ్టుజిర్బిడం.ఛిఙ్చిఛి.జీ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు..ఆన్ లైన్ పరీక్ష 17 మార్చి, 2024న నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. యువతీ, యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అగ్ని వీర్ వాయు కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. అంతకుముందు ఎయిర్ ఫోర్స్ కమాండర్ గుర్ ప్రీత్ అత్వాల్ స్థానిక ఎస్ఏపీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సందర్శించి విద్యార్థులకు అగ్ని వీర్ వాయుపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి హనుమంత్ రావు, ఎయిర్ ఫోర్స్ అధికారి కె.రాజేష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాలో తప్పుగా నమోదైన ఓటర్ వివరాలపై క్షేత్రస్థాయి విచారణ

**• అనర్హులను గుర్తించి వారి ఓటును తొలగిస్తాం**

**• ఆర్డిఓ ఆర్టీవో ఎం. శ్రీనివాసరావు**



తాండూరు, మేజర్ న్యూస్ (జనవరి 22)ః తాండూరు నియోజకవర్గంలోని తాండూరు మండలంలోని కరణ్ కోట్ గ్రామంలో వంద మందికి తండ్రి పేరు ఒకటే – ఓటరు జాబితాలో తప్పుగా నమోదు అనే శీర్షికన ఓ దినపత్రికలో ప్రచురితమైన వార్తకు ఎన్నికల నమోదు అధికారి /రెవెన్యూ డివిజనల్ అధికారి, తాండూర్ కరణ్ కోట్ గ్రామంలో క్షేత్రస్థాయి విచారణ చేశారు. కరణ్ కోట్ గ్రామంలో గల 8 పోలింగ్ స్టేషన్లో కలిపి 83 మందికి తండ్రి పేరు ఒకటే నమోదై ఉన్నట్లు గుర్తించారు. సాంకేతిక కారణాల రీత్యా ఇట్టి తప్పిదం జరిగిందని తెలిపారు. తగు విచారణ చేసి అనర్హుల ఓటర్లను తొలగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తారా సింగ్, ఏ.ఓ . మహేష్ గౌడ్, ఆర్.ఐ. రాజు రెడ్డి, సంబంధిత బిఎల్ఓ లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని ప్రజలు ఆందోళనకు గురికావద్దు

**• జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి22)ఃగ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని ప్రజలు ఆందోళనకు గురికావద్దని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు.సోమవారం స్థానిక అంబిక హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ ని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేశ్వర్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ డీజీఎం తో మాట్లాడటం జరిగిందని, అనివార్య కరణాల వల్ల ఏర్పడిన సమస్యను పరిష్కరించినట్లు అయన తెలిపారు.సోమవారం ఆయిల్ కంపెనీ నుండి 1240 హెచ్‌పి గ్యాస్ సిలిండర్లు తెప్పించి పంపిణీ చేయడం జరిగిందని,నేటికి మరో 1000 సిలిండర్లు రానున్నట్లు ఆయన తెలియజేశారు. ఇక నుండి ప్రతి రోజు యధావిధిగా సిలిండర్లు బుకింగ్ ప్రకారంగా వినియోగదారుల ఇంటి వద్దకే యధావిధిగా అందించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఆందోళన చెందకూడదని, ఇట్టి విషయాన్ని గమనించి గ్యాస్ గోదాం వద్దకు రావద్దని ఆయన ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ అర్ధ సుధాకర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

# ఆ... గుడ్లు మన జిల్లావి కావు

**• చౌడపూర్ అంగడిలో అంగన్‌వాడీ గుడ్లు విక్రయించిన వ్యక్తిపై పిఎస్‌లో ఫిర్యాదు**

**• వివరణ ఇచ్చిన డిడబ్లూఓ లలిత కుమారి**

సూర్య ఎఫెక్ట్...



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(జనవరి22)ః నేటి దినపత్రిక "సూర్య" జిల్లా ఎడిషన్‌లో సోమవారం "అమ్మకానికి అంగన్‌వాడీ కోడిగుడ్లు"అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి డిడబ్ల్యూఓ లలిత కుమారి స్పందించారు. వికారాబాద్ జిల్లా చౌడపూర్ అంగడిలో విక్ర యించిన అంగన్‌వాడీ గుడ్లు వికారాబాద్ జిల్లాకు చెందినవి కావని ఆమె వివరణ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండలం కేంద్రంలో మందిపాల్ గ్రామానికి చెందిన పెంటయ్య అంగన్‌వాడీ గుడ్లు అంగట్లో అమ్మటానికి పెట్టాడని, ప్రభుత్వ స్టాంపు కలిగిన గుడ్లను చూసి ప్రజలు అతన్ని నిలదీసి, స్థానికులు అధికారులకు సమాచారం అందజేశారని ఆమె తెలిపారు.స్థానికుల సమాచారం మేరకు తహసీల్దార్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అంజమ్మ, పోలీసు సిబ్బంది సమక్షంలో దళారి పెంటయ్యను విచారించారన్నారు. విచారణలో పెంటయ్య పొంతన లేని సమాధానాలు ఇవ్వడంతో అతనిపై కుల్కచర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆమె వెల్లడించారు. మార్కింగ్ చేసిన గుడ్లను బయటి మార్కెట్లో విక్రయించడానికి వీలు లేదన్నారు.సరఫరా చేయాల్సిన గుడ్లను మిగిలించుకొని పక్కదారి పట్టిస్తున్న వ్యాపారులపై ఇప్పటికే నిఘా ఉందన్నారు.ఈ గుడ్లను మహబుబ్‌నగర్ జిల్లాకు చెందిన వ్యక్తి తీసుకువచ్చాడని తెలిపారు. కావున సదురు వ్యక్తిపై పోలీసులకు, చౌడపూర్ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు.వారు తగు విచారణ జరిపి నియమం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

సూర్య
22 Jan 2024 - Page 1



అమ్మకానికి అంగన్వాడి కోడిగుడ్లు

## శతాబ్దాల ఎదురుచూపులకు వీడ్కోలు

**నాగారం సెరినిటీలో వైభవంగా దేవతామూర్తుల వేషధారణ సంబరాలు**



కీసర, మేజర్ న్యూస్:భారత ప్రజల శతాబ్దాల ఎదురుచూపులకు నేడు దేశ ప్రధాని నరేంద్ర మోదీ వీడ్కోలు పలికారని నాగారం సెరినిటీ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి పేర్కొన్నారు. భారతీయ విశ్వాసాలకు ప్రతిరూపమైన బాలరాముని ప్రాణప్రతిష్ట అయోధ్యలో సర్వోన్నతంగా ప్రారంభమైనదని అన్నారు. సోమవారం అయోధ్యలో బాలరాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా నాగారం సెరినిటి మోడల్ హై స్కూల్ లో రామ,సీత,లక్ష్మణ్,భరత, ఆంజనేయ స్వామి ఇతర దేవతామూర్తుల వేషధారణలో విద్యార్థులు ఆహూతులను విశేషంగా అలరించారు.రామాయణంపై అభినయ నృత్యం అత్యద్భుతంగా ప్రదర్శించారు. ఎన్నో శతాబ్దాల ఎదురు చూపులకు వీడ్కోలు పలుకుతూ అత్యం త రమణీయంగా బాలరాముని ప్రాణప్రతిష్ఠ జరగటం మరియు రాముడు పాటించిన దర్మాల గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన కార్యదర్శి నోముల వసంత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత: కేసు నమోదు



పోలీస్‌స్టేషన్‌లో పట్టుబడిన అక్రమ ఇసుక ట్రాక్టర్

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 22): అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు కొడంగల్ ఎస్సై భరత్‌రెడ్డి తెలిపారు. సోమవారం కొడంగల్ మండలంలోని బోయపల్లి తండా నుంచి రావుల్‌పల్లి వైపు ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక లోడ్‌తో వెళ్తున్న టీఎస్ 34 టీఏ 7961 నెంబర్ గల ట్రాక్టర్‌ను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సంఘటనపై ట్రాక్టర్ డ్రైవర్ రాథోడ్‌నాయక్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.ఎస్సై భరత్‌రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రేపు జిల్లాలో వైస్ ఛాన్స్‌లర్ నీరజ ప్రభాకర్ బృందం పర్యటన

**★ జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి చక్రపాణి**



వికారాబాద్,మేజర్‌న్యూస్(జనవరి22)ఃరేపు జిల్లా పరిధిలోని కొండ లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ నీరజ ప్రభాకర్ మరియు బృందం సభ్యులు పర్యటించనున్నట్లు ఉద్యానవన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి చక్రపాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24(రేపు)న ఈ బృందం పూడూరు గ్రామంలోని ఆర్చిడ్ పాలిహౌస్ ను, మామిడి తోటను అదేవిధంగా వికారాబాద్ హార్టికల్చర్ ఫార్మ్‌ను క్షేత్రస్థాయిలో సందర్శించనున్నట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్నం 2:00 గంటల నుండి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మామిడి సాగుపై రైతులకు ఈ బృందం శిక్షణ ఇవ్వన్నట్లు ఆయన తెలిపారు. రైతులు ఇట్టి శిక్షణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.